ముగిసిన టెన్త్ పరీక్షలు

కూసుమంచి, కారేపల్లి: టెన్త్ పరీక్షలు అయిపోవడంతో సెంటర్ నుంచి బయటికొచ్చి ఆనందం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు

ఖమ్మం అర్బన్, ఏప్రిల్ 2: పది తరగతి పరీక్షలు బుధవారంతో ముగిశాయి. మార్చి 21న ప్రారంభమైన పరీక్షలు బుధవారం జరిగిన సోషల్ పేపర్‌తో పూర్తయ్యాయి. ఏడాదిపాటు అహోరాత్రులు కష్టపడి చదివిన విద్యార్థులు విజయవంతంగా పరీక్షలను పూర్తి చేశారు. దీంతో వారి సంతోషానికి అవధుల్లేకుండా పోయాయి. అన్ని పరీక్ష కేంద్రాల్లో కేరింతలతో ఎగిరి గంతులు వేశారు. అలాగే, ఇన్ని రోజులూ హాస్టల్లో ఉంటూ చదువు కొనసాగించిన విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి ఇళ్లకు పయనమయ్యారు. పరీక్షలు ముగిసిన అనంతరం చాలామంది విద్యార్థులు తమ మిత్రులను మళ్లీ ఎప్పుడు కలుస్తామోనంటూ ఆటోగ్రాఫ్‌లు, సెల్ఫీలు తీసుకున్నారు. బుధవారం జరిగిన పరీక్షల్లో 16,417 మంది విద్యార్థులకుగాను 16,383 మంది హాజరయ్యారు. 34 మంది గైర్హాజరయ్యారు. జిల్లా అబ్జర్వర్ విజయలక్ష్మీబాయి 4 కేంద్రాలను, డీఈవో 7 కేంద్రాలను, అసిస్టెంట్ కమిషనర్ ఒక కేంద్రాన్ని, ఫ్లయింగ్ స్క్వాడ్స్ 39 కేంద్రాలను తనిఖీ చేశారు.

విద్యార్థుల అక్రమ అరెస్టు సిగ్గుచేటు

ఖమ్మం రూరల్, ఏప్రిల్ 2: హైదరబాద్‌లోని సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన భూముల వేలంకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న విద్యార్థులను అక్రమ అరెస్టు చేయడం సిగ్గుచేటని ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి బూర మనోజ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భూములను రక్షించుకునేందుకు విద్యార్థులు జేసీబీలను అడ్డుకుంటూ ఆందోళన చేస్తున్న క్రమంలో పోలీసులు అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడం సరికాదన్నారు. అరెస్టు చేసిన విద్యార్థులను తక్షణం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైన సర్కార్ తన నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని లేనట్లయితే ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

విద్యార్థులపై లాఠీచార్జి హేయమైన చర్య

మధిర, ఏప్రిల్ 2: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన నాలుగు వందల ఎకరాల భూముల అమ్మకం, దానిని వ్యతిరేకించిన విద్యార్థులపై లాఠీచార్జి చేసి అక్రమ కేసులు పెట్టడం హేయమైన చర్యఅని సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ నాయకులు ఎం.గిరి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారీయంత్రాలు, బుల్డోజర్లతో, క్రేన్లతో చెట్లను నరుకుతున్నారని, పర్యావరణ పరిరక్షించాలని అన్నారు. తక్షణమే యూనివర్సిటీ భూములను లాక్కునే చర్యలు మానుకొని విద్యారంగ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నిరసన తెలిపే హక్కు ప్రతిఒక్కరికీ ఉంది

ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

వైరాటౌన్, ఏప్రిల్ 2: అక్రమ అరెస్టులు, నిర్బంధాలు, లాఠీ ఛార్జీలతో ప్రజా ఉద్యమాలు ఆపలేరని, ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని సీపీఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు. బుధవారం సీపీఎం ఆధ్వర్యంలో వైరా రింగ్‌రోడ్డు సెంటర్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీల భూములు, అడవులు, పక్షులు అందమైన వృక్షాలు, ప్రకృతిని కాపాడాలని, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూమి విక్రయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. సెంట్రల్ యూనివర్సిటీ భూములను రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అమ్మడాన్ని ప్రకృతి ప్రేమికులు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులు వ్యతిరేకించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు సుంకర సుధాకర్, వైరా పట్టణ, రూరల్ కార్యదర్శులు చింతనిప్పు చలపతిరావు, బాణాల శ్రీనివాసరావు, నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 2: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూముల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని సీపీఐ (ఎంఎల్ మాస్‌లైన్) పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని పిండిప్రోలులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హెచ్‌సీయూ భూముల విక్రయానికి వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న ప్రజాసంఘాలు, విద్యార్థులపై పోలీసులు అరెస్టు చేసి నిర్బంధించడం విచారకరమన్నారు. కార్యక్రమంలో నాయకులు మలీదు నాగేశ్వరావు, తిమ్మిడి హనుమంతరావు, సోమనపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రైతులను వేధిస్తే సహించం

బోనకల్లు, ఏప్రిల్ 2: మండలంలో రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా రైతులను వేధిస్తే సహించబోమని సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అధికారులను, కాంట్రాక్టర్లను హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలో సీపీఐ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కలకోట నుంచి మోటమర్రి రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా రైతులను సంప్రదించకుండా రైతుల భూముల్లోకి పరిధికి మించి మట్టి తోలుతున్నారని, ఏమటని ప్రశ్నించిన రైతులను లారీ డ్రైవర్లు దూషిస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో ఏఐకేఎస్ మండల అధ్యక్షుడు కొంగర భాస్కర్‌రావు, చిరునోముల గ్రామ కన్వీనర్ గుంపుల జయరాజు తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME
I, **P RAJESWARI** (Existing name of Spouse as per Next of Kin) is legally wedded Spouse of No. 2609277K Rank : EX SEP Name **P.V.MADHUSUDANA RAO,** R/o. H.No.1-57/489A, A Block, Sriram Nagar Colony, Kondapur, Kothaguda, Rangareddy Dist-500084.TS.I have changed my name from **P RAJESWARI** to **PAGIDI RAJESWARI.** Vide affidavit date 20.03.2025 before P.Raghava Reddy, advocate High court, Hyderabad.

CHANGE OF NAME
I,**P V MADHUSUDANA RAO** R/o. H.No.1-57/489A, A Block, Sriram Nagar Colony, Kondapur, Kothaguda, Rangareddy Dist-500084.TS.,have changed my Son name from **P.V. BHAVESH** to **PAGIDI VENKATA BHAVESH,**Vide affidavit date 20.03.2025 before P.Raghava Reddy, advocate High court, Hyderabad, Telangana.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

మండల కార్యాలయాలను ప్లాస్టిక్ రహితం చేయాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

పాపన్న గౌడ్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న జిల్లా కలెక్టర్, అధికారులు

మామిళ్లగూడెం, ఏప్రిల్ 2: ఈ నెలాఖరు నాటికి మండల కార్యాలయాలను ప్లాస్టిక్ రహితం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు డాక్టర్ శ్రీజ, శ్రీనివాసరెడ్డిలతో కలిసి నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. మండలాల్లోని అన్ని కార్యాలయాల్లో ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు కార్యచరణ రూపొందించాలని ఆదేశించారు. ఏప్రిల్ తరువాత కార్యాలయాల్లో ఎక్కడా ప్లాస్టిక్ వాడ వద్దని సూచించారు. మండల కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాల నిర్వాహణకు నిరంతరం పర్యవేక్షించాలని, ప్రతి రోజు తాగునీరు సరఫరా నాణ్యత తనిఖీ చేయాలని తెలిపారు. గ్రామాల్లో, మున్సిపాల్టీలలో బస్టాప్, ఆటో స్టాండ్‌ల వద్ద తప్పని సరిగా చలివేంద్రాలు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో డీఆర్‌డీవో సన్యాసయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నవీన్‌బాబు, బీసీ సంక్షేమాధికారి జ్యోతి, అధికారులు విజయలక్ష్మి, పురందర్, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

పాపన్న గౌడ్‌కు ఘన నివాళి

మామిళ్లగూడెం, ఏప్రిల్ 2: సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించారు. తొలుత జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్లు డాక్టర్ పీ.శ్రీజ, పీ.శ్రీనివాసరెడ్డి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన ఆశయ సాధనకు పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, బీసీ అభివృద్ధి జిల్లా అధికారి జ్యోతి, గౌడ సంఘం నాయకులు అంజయ్య పాల్గొన్నారు.

మహనీయుల జయంతి వేడుకల్లో పాల్గొనాలి

మామిళ్లగూడెం, ఏప్రిల్ 2: ఈ నెలలో జరిగే డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వంటి మహనీయుల జయంతి వేడుకలలో అందరు పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో ఉదయం 9:00 నుంచి 9:30 గంటల వరకు ఈ నెల 5న జగ్జీవన్‌రామ్, 14న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించడం జరుగుతందని పేర్కొన్నారు. అనంతరం స్థానిక భక్తరామదాసు కళాక్షేత్రంలో జయంతి వేడుకలు జరుగుతాయని తెలిపారు. వేడుకల్లో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, అన్ని సామాజిక సంఘాల ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వ్యాపారాల్లో నాణ్యతను పెంచాలి

మామిళ్లగూడెం, ఏప్రిల్ 2: ప్రజల్లో నమ్మకం కలిగిస్తూ నాణ్యతను పెంచుతూ వ్యాపారాలను విస్తరించుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ సూచించారు. బుధవారం జిల్లా సమీకృత కార్యాలయం బస్టాప్ వద్ద ఏర్పాటు చేసిన మహిళాశక్తి టీ స్టాల్‌ను కలెక్టర్ సందర్శించారు. టీస్టాల్ నిర్వాహకురాలిని మాట్లాడి వ్యాపార వివరాలను తెలుసుకున్నారు. టీ స్టాల్‌తో పాటు వేసవి సీజన్‌లో ఎక్కువగా అవసరం ఉంటే పండ్ల రసాలు, మజ్జిగ, లస్సీ, నిమ్మరసం వంటి వాటిని విక్రమించేందుకు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

పాలేరు పాత కాలువకు నీరు నిలిపివేత

కూసుమంచి, ఏప్రిల్ 2: పాలేరు రిజర్వాయర్ కింద ఉన్న పాత కాలువకు సాగర్ నీటిని బుధవారం నిలిపి వేశారు. కూసుమంచి, నేలకొండపల్లి మండలాల్లోని సుమారు 20వేల ఎకరాల్లో వరి, చెరుకు పంటలు సాగు అవుతున్నాయి. పాలేరు పూర్తి స్థాయి నీటి మట్టం 23 అడుగుల కాగా ప్రస్తుతం బుధవారం సాయంత్రానికి 19.25 అడుగుల ఉంది. సాగర్ నుంచి 5,307 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా పాలేరు నుంచి ప్రధాన కాలువ ద్వారా 4,233 క్యూసెక్కులు జిల్లా ఆయకట్టుకు వదులుతున్నారు. మిషన్ భగీరథకు 135 క్యూసెక్కులు, భక్తరామదాసు ఎత్తిపోతలకు 275 క్యూసెక్కుల నీరు వదులుతున్నారు.

13న వైరాలో టీయూసీఐ జిల్లా ప్రథమ మహాసభలు

వైరాటౌన్, ఏప్రిల్ 2: ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ఖమ్మం జిల్లా ప్రథమ మహాసభలు ఈనెల 13నవైరాలోని కామిశెట్టి కల్యాణ మండపంలో నిర్వహించనున్నట్లు టీయూసీఐ వైరా ఏరియా కమిటీ కార్యదర్శి యలదండి బాబు తెలిపారు. బుధవారం వైరాలో కొత్తబస్టాండ్‌లో భవన కార్మికులతో మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు.

సరస్వతిదేవి విగ్రహావిష్కరణ

ఎర్రుపాలెం, ఏప్రిల్ 2: మండలంలోని మీనవోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సరస్వతిదేవి విగ్రహాన్ని మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు బుధవారం ఆవిష్కరించారు. పూర్వవిద్యార్థి కీర్తిశేషులు అమరాజనార్ధన్‌రావు జ్ఞాపకార్థం వారి కుమారుడు అమరాశ్యాం ఆర్థికసాయంతో సరస్వతిదేవి విగ్రహాన్ని పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంఈవో, హెచ్ఎం మురళీ, అమరా జగన్మోహన్‌రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ

పెనుబల్లి, ఏప్రిల్ 2: వేసవిలో ప్రయాణికులు, ఆర్టీసీ సిబ్బంది వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకు కల్లూరు నూతన బస్టాండ్‌లో ప్రభుత్వ అధికారి నవ్యకాంత్ ఆధ్వర్యంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఖమ్మం రీజినల్ మేనేజర్ ఎ.సరిరాం పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. కార్యక్రమం లో సత్తుపల్లి, ఖమ్మం డిపో మేనేజర్లు యు. రాజ్యలక్ష్మి, దినేష్‌కుమార్, వీబీవో కిన్నెర ఆనంద రావు, కంట్రోలర్స్ యంగల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నైటింగేల్‌కు నివాళి

సత్తుపల్లిటౌన్, ఏప్రిల్ 2: మండలంలోని కిష్టారం గ్రామంలోని ప్రభుత్వ నర్సింగ్ జూనియర్ కళాశాలలో మొట్టమొదటి నర్స్ సేవకురాలు నైటింగేల్‌కు నివాళి అర్పించారు. తొలుత ఎమ్మెల్యే మట్టా రాగమయి నైటింగేట్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. అనంతరం బీఎస్సీ నర్సింగ్ విద్యార్థులకు స్వాగతం పలికి క్యాండిల్ వెలిగిస్తూ, నర్స్‌డ్రెస్, టోపీను అందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జ్యోత్స్న, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు అప్పు కింద జీవాల జప్తు

రూ.10 వేలు కట్టడంతో విడిచిపెట్టిన బ్యాంకర్లు

అప్పు తీర్చలేదని జీవాలను తీసుకెళ్తున్న బ్యాంకు అధికారులు

కూసుమంచి, ఏప్రిల్ 2: చిరు వ్యాపారం చేసుకునేందుకు బ్యాంకు నుంచి తీసుకున్న ముద్రా రుణం చెల్లింపులను నిలిపివేయడంతో రుణగ్రహీతకు చెందిన జీవాల (గొర్రెలను) బ్యాంకర్లు జప్తు చేసుకొని వెళ్లిన ఘటన కూసుమంచి మండలం గోరీలపాడుతండాలో ఆలస్యంగా వెలుగుచూసింది. గ్రామస్తులు, బ్యాంకర్లు, రుణగ్రహీత కథనం ప్రకారం.. గోరీలపాడుతండాకు చెందిన ధరావత్ లింగయ్య డీసీసీబీ కూసుమంచి బ్రాంచ్ నుంచి రూ.50 ముద్రా రుణం తీసుకొని తండాలోని వృద్ధులు, దివ్యాంగులకు ఆసరా పింఛన్లు పంపిణీ చేస్తూ జీవిస్తున్నాడు. నెలకు రూ.2,500 చొప్పున తొలి పది నెలల వాయిదాలను సక్రమంగానే చెల్లించాడు. అతడి తల్లికి ఆరోగ్యం బాగాలేని కారణంగా తదుపరి వాయిదాలు చెల్లించలేదు. ఆర్థిక సంవత్సరం ముగింపు కారణంగా రుణాల రికవరిపై దృష్టి పెట్టిన బ్యాంకర్లు.. మార్చి 31న లింగయ్య దగ్గరకు వెళ్లి రుణ బకాయిని తిరిగి చెల్లించాలని సూచించారు. తల్లి ఆనారోగ్యం రీత్యా తన ఆర్థిక పరిస్థితి బాగాలేదని, రుణం చెల్లించేందుకు ఎవరి నుంచీ ఆర్థిక సాయం అందడం లేదని బ్యాంకర్లకు సమాధానం చెప్పాడు. ఎట్టి పరిస్థితుల్లోనూ రుణం చెల్లించాల్సిందేనని బ్యాంకర్లు స్పష్టం చేయడంతో బ్యాంకర్లకు, లింగయ్య మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో లింగయ్య ఇంటికి చేరుకున్న బ్యాంకర్లు అతడికి చెందిన రెండు జీవాల (గొర్రెలు)ను జప్తు చేసుకొని తొలుత జీప్‌లోనూ, తరువాత ఆటోలోనూ ఎక్కించుకొని వెళ్లిపోయారు. తరువాత లింగయ్య మరొకరి దగ్గర చేబదులుగా రూ.10 వేలు తెచ్చి బ్యాంకులో రుణం కింద చెల్లించాడు. మిగిలిన రుణ బకాయిలో ఈ నెల 7న కొంతభాగాన్ని, ఈ నెల 30న పూర్తి మొత్తాన్ని చెల్లించి రుణం మొత్తాన్ని తీర్చివేస్తానని లిఖిత పూర్వకంగా రాసి ఇవ్వడంతో బ్యాంకర్లు ఆ జీవాలను లింగయ్యకు అప్పగించారు.

సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

సైబర్ క్రైం డీఎస్పీ ఫణిందర్

ఖమ్మం సిటీ, ఏప్రిల్ 2 : సైబర్ నేరాల పట్ల ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సైబర్ క్రైం డీఎస్పీ ఫణిందర్ అన్నారు. బుధవారం నగరంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. నేరగాళ్లు నకిలీ యాప్‌లతో డబ్బుతో పాటు డేటాను దోచుకుంటారని తెలిపారు. ప్రసిద్ధ వ్యక్తులు, సోషల్ మీడియా ప్రభావకులు ప్రమోట్ చేస్తున్నారని గుడ్డిగా నమ్మకుండా వారు చెప్పే ప్రకటనలను నిశితంగా పరిశీలించాలన్నారు. ఐపీఎల్ టికెట్స్ పేరుతో వచ్చే లింక్‌లను క్లిక్ చేయవద్దని, ఏపీకేలను డౌన్‌లోడ్ చేసుకోవద్దని సూచించారు. ఎన్‌సీఆర్‌పీ పోర్టల్, గోల్డెన్ అవర్, డయల్ 1930 ప్రాముఖ్యతను గురించి వివరించారు. కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఎస్సై రంజిత్‌కుమార్, వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరరావు, డాక్టర్ సరిత, పలువురు వైద్యులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలి

బోనకల్లు, ఏప్రిల్ 2: ఎన్నికల ముందు కాంగ్రెస్ నాయకులు ప్రకటించిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని బుధవారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా, ర్యాలీ చేపట్టారు. అనంతరం తహసీల్దార్ అనిశెట్టి పున్నంచందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అర్హులను ఎంపిక చేసి అమలు చేయాలన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూమిని పరిశ్రమల స్థాపన పేరుతో కార్పొరేట్లకు దారాదత్తం చేయడాన్ని వెంటనే ఉపసంహరించు కోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు, దొండపాటి నాగేశ్వరరావు, కిలారు సురేశ్, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇసుక రీచ్‌లను ఏర్పాటు చేయాలి

బోనకల్లు, ఏప్రిల్ 2: మండలంలోని వైరా మున్నేరు సమీపంలో గల గ్రామాల్లో ఇసుక రీచ్‌లను ఏర్పాటు చేయాలని ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు తహసీల్దార్‌ను ఆదేశించారు. ఆర్డీవో ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని కలకోట, బ్రాహ్మణపల్లి, రాయన్నపేట, మోటమర్రి గ్రామాల్లో ఆర్ఐ మైథిలి, మైనింగ్ ఇన్‌స్పెక్టర్ సంతోశ్ పరిశీలించారు. తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణానికి ఇసుకను తరలించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. ఈ రీచ్‌లను మహిళా సంఘాలకు అప్పగించిందని, కూపన్ తీసుకొని ఇసుకను తీసుకెళ్లే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఉపయోగించుకోవాలని కోరారు.

జూనియర్ అసిస్టెంట్ విజయలక్ష్మికి సన్మానం

కూసుమంచి, ఏప్రిల్ 2: కూసుమంచి శివాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న ధరణీప్రగడ విజయలక్ష్మి భద్రాచలం ఆంజనేయస్వామి ఆలయానికి బదిలీపై వెళ్తుండడంతో బుధవారం ఆమెకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో చైర్మన్ రేలా ప్రదీప్ రెడ్డి, కమిటీ సభ్యులు, ఈవో కాముని శ్రీకాంత్, మాజీ చైర్మన్‌లు వీరవెల్లి వెంకన్న, చెన్నా మోహన్, కొక్కిరేణి వీరాస్వామి, గ్రామస్తులు బారి వీరభద్రం, మాదాసు ఉపేందర్‌రావు, అర్చకులు దేవులపల్లి శేషగిరిశర్మ, హనుమాన్ గుడి అర్చకులు రంగబాలాజీ, గత పాలక మండలి సభ్యులు విజయ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

బొమ్మ టెక్నికల్ ఫెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్

ఖమ్మం అర్బన్, ఏప్రిల్ 2: నగరంలోని బొమ్మ కళాశాలల ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీన నిర్వహించే నేషనల్ టెక్నికల్, కల్చరల్ ఫెస్ట్ పోస్టర్‌ను కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ బుధవారం ఆవిష్కరించారు. ఇంజినీరింగ్, ఫార్మసీ, పాలిటెక్నిక్ కోర్సుల పరిధిలో పలు అంశాల్లో పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తామని చైర్మన్ బొమ్మ రాజేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బొమ్మ సత్యప్రసాద్, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.

కల్యాణానికి రావాలని కలెక్టర్‌కు ఆహ్వానం

కలెక్టర్‌ను ఆహ్వానిస్తున్న ఆలయ ఈవో జగన్మోహన్‌రావు

ఎర్రుపాలెం, ఏప్రిల్ 2: తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన జమలాపురం శ్రీవేంకటేశ్వర స్వామి శ్రీవసంత నవరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం నిర్వహించనున్న శ్రీఅలివేలుమంగ పద్మావతి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి వారి కల్యాణ మహోత్సవానికి రావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, అడిషనల్ కలెక్టర్ పీ.శ్రీనివాసరెడ్డిని బుధవారం దేవాదాయశాఖ ఖమ్మం జిల్లా సహాయ కమిషనర్ ఎం.వీరస్వామి, ఆలయ కార్యనిర్వహణాధికారి కొత్తూరు జగన్మోహన్‌రావు ఆహ్వానించారు.

జేఈఈ మెయిన్స్ రెండో విడత పరీక్షలు ప్రారంభం

ఖమ్మం అర్బన్, ఏప్రిల్ 2: జేఈఈ మెయిన్స్ రెండో విడత పరీక్షలు బుధవారం జిల్లాలో ప్రారంభమయ్యాయి. జిల్లాలో నాలుగు కేంద్రాల్లో రెండు సెషన్‌లో పరీక్షలను నిర్వహించారు. ఉదయం సెషన్‌లో 498మందికి 454మంది హాజరై 44మంది గైర్హాజరయ్యారని, మధ్యాహ్నం సెషన్‌లో 534మందికి 490మంది హాజరై 44మంది గైర్హాజరయ్యారని జిల్లా కోఆర్డినేటర్ రామసహాయం పార్వతిరెడ్డి తెలిపారు.

హైదరాబాద్ నుంచి భద్రాచలానికి పాదయాత్ర

రఘునాథపాలెం, ఏప్రిల్ 2: భద్రాచలం సీతారాముల కల్యాణానికి పట్టువస్త్రాలు సమర్పించేందుకు మర్కా సురేశ్‌సాగర్ ఆధ్వర్యంలో హైదరాబాద్ నుంచి భద్రాచాలనికి చేపట్టిన పాదయాత్ర 7వ రోజు బుధవారం ఖమ్మానికి చేరుకుంది. సురేశ్ పాదయాత్రను సగర సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు సోమ అశోక్ స్వాగతం కలికారు. కార్యక్రమంలో సగర సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారు అనిశెట్టి శంకరయ్య, బైసా విజయ్‌కుమార్, సోమ అశోఖ్, సాయి, నీలం బాలకృష్ణ, కల్లెట్ల శ్రీనివాస్, పెద్ది శ్రీనివాస్, వేముల యాకయ్య, శ్రీలత, శ్రీదేవి పాల్గొన్నారు.

సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి

పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పిస్తున్న నాయకులు

పెనుబల్లి, ఏప్రిల్ 2: మండలంలోని వీఎం. బంజర ఎస్‌బీఐ ఎదుట ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ విగ్రహానికి బుధవారం పలు సంఘాల నాయకులు, టీడీపీ నాయకులు కనగాల సాంబశివరావు, బీఆర్ఎస్ నాయకులు తోటగిరి సుధాకర్‌బాబు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సంఘ బాధ్యులు పాల్గొన్నారు.

వేంసూరులో..

వేంసూరు, ఏప్రిల్ 2: సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతిని బుధవారం వేంసూరు కుంచపర్తి గాంధీసెంటర్‌లో గౌడసంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత పాపన్నగౌడ్ చిత్రపటానికి గౌడసంఘం మండల అధ్యక్షుడు నాయుడు వెంకటేశ్వరావు పూలమాల వేసి నివాళి అర్పించి ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో గౌడ సంఘం మండల కార్యదర్శి వీరంకి వెంకటేశ్వరరావు, జమ్ముల కోటస్వామి, జమ్ముల సత్యనారాయణ, జమ్ముల ముత్యం, నాగేశ్వర రావు, రామారావు, బాపూజీ, తదితరులు పాల్గొన్నారు.

చెల్లని చెక్కు కేసులో వ్యక్తికి జైలు

ఖమ్మంలీగల్, ఏప్రిల్ 2 : ఖమ్మం నగరంలోని రాపర్తినగర్‌క